నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 06, మే 2024 పేజీలు: 04




# కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే పేదలకు మేలు

## ఎంపీ అభ్యర్థి కావ్యను భారీ మెజార్టీతో గెలిపించండి.. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)మే 05:

**మండల కేంద్రంలో** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మాటేడు,కిష్టాపురం, చెర్లపాలెం, గోపలగిరి గ్రామాలలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై పల్లెబాట కార్యక్రమం నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ ప్రతిపక్షాల మాటలు నమ్మి మోస పోకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో 40ఏళ్లు వెనక్కి మిగతా 2లో..





# కాంగ్రెస్‌తోనే మహిళల అభివృద్ధి

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ..

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ మే 6:

**పార్లమెంట్ ఎన్నికల** సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహిళ సమ్మేళన కార్యక్రమాన్ని అచ్చంపేట పట్టణంలోని అంగిరేకుల శేఖరయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఏఐసిసి పరిశీలకులు పీవీ మోహన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డా మల్లు రవి,సతీమణి శ్రీమతి రాజ భాన్ని దేవి, పాల్గొనగా స్థానిక ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో మహిళలందరూ కూడా మీ యొక్క మిగతా 2లో..



# అబద్ధపు హామీల కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలి



- ఉప్పునుంతలలో బీఆర్ఎస్ భారీ రోడ్‌షో
- ఆశీర్వదించి ఒక్క అవకాశమివ్వండి
- అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తా
- నియోజకవర్గం, మండలాలలో అడుగడుగునా ప్రజల నీరాజనం
- మండుటెండల్లో కారు ప్రచార జోరు..
- అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ అభ్యర్థి?
- ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అభ్యర్థి ప్రవీణ్ కుమార్

వివరాలు 02లో..



# బలరాం నాయక్‌కు ఝాన్సీరెడ్డి పరామర్శ

వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)మే 05:

మాజీ కేంద్ర మంత్రి, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి పోరిక లచ్చి బాయ్ మృతిచెందిన విషయం తెలుసుకుని ఆమె భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మిగతా 3లో..

# కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే పేదలకు మేలు

(మొదటిపేజీ తరువాయి..)

వెళ్లిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని రాబో యే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం వస్తే మరిన్ని అభివృద్ధి చేసేందుకు అవకా శం ఉంటుందన్నారు. ఈనెల13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని,కేంద్రంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని,బిజెపి మరియు బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, కుటుంబ నియంతృత్వ పరిపాలన సాగిం చిన కెసిఆర్ ను అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనం పినట్లే మతతత్వ బీజేపీ పార్టీని మే 13న జరిగే లోకసభ ఎన్నికల లో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్ పార్టీని ఆదరించి లౌకిక, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకు నేలా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్రవిభజన చట్టంలోని హామీలు నెరవేరా లంటే తెలం గాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు.వరంగల్ కాంగ్రెస్ పార్ల మెంట్ అభ్యర్థి కావ్యకు పాలకుర్తి నియో జకవర్గంలో 50వేల పైగా మెజార్టీ వచ్చేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచే యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో







కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయ కులు పెదగాని సోమయ్య,కాంగ్రెస్ నాయ కులు నరేందర్ రెడ్డి,గంజి ప్రసాద్ రెడ్డి, కందాడి అశోక్ రెడ్డి,మహేందర్, యాకూబ్ రెడ్డి,దేవేందర్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్, నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, వల్లపు శోభ యాకయ్య,నల్లమాస మహేష్, మంకాళి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే మహిళల అభివృద్ధి..

(మొదటిపేజీ తరువాయి..)



అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి హస్తం గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపిం చాలి. తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ రుణం తీసుకోవడానికి ఇదే సరైన సమయం. మహిళలకు అన్ని రంగాల్లో హక్కులను రిజర్వేషన్లను కల్పించిన ఘనత శ్రీమతి ఇందిరా గాంధీ. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళల కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. మహా లక్ష్మి హామీ ఆర్థికంగా వెనుకబడిన కుటుం బాల నుండి ప్రతి స్త్రీకి వార్షికంగా లక్ష ఆర్థిక సహాయం. సగం జనాభా, పూర్తి హ క్కులు దీని కింద, ప్రభుత్వం మహిళలకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో 50% రిజర్వే షన్లు ఇస్తుంది. శక్తి కా సమ్మాన్: కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికుల నెలవారీ గౌరవ వేతనాన్ని రెట్టింపు చేస్తుంది. అధికార మైత్రి: మహిళలకు వారి హక్కులపై అవగాహన కల్పించడానికి మరియు అవసరమైన సహాయం అందించడానికి అధికార మైత్రి రూపంలో ప్రతి పంచాయతీలో ఒక పారాలీగల్, అంటే న్యాయ సహాయకుడిని నియమిస్తారు. సావిత్రీబాయి పూలే హాస్టల్: దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కనీసం ఒక వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని, దేశవ్యాప్తంగా ఈ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తామని పార్టీ హామీ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళా సాధ్వీరతకు పాటుపాడుతుంది. మహిళలకు ఆర్టీసి బస్సు లో మహిళకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ మొదలైన అనేక హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెసు ప్రభుత్వంకు దక్కింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల అచ్చంపేట ఇన్చార్జి రాము యాదవ్, అమ్రాబాద్ జెడ్పీటీసీ డా.అను రాధ ,రాష్ట్ర మహిళా నాయకులు శారదమ్మ , కౌన్సిలర్ సునీత, మహిళా కాంగ్రెస్ నాయకులు సుశీల వివిధ గ్రామాల మహి ళా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీల కాంగ్రెస్ పాలనకు చమరగీతం పాడాలి



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ మే 5:**

ప్రజలకు అబద్ధపు హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం ప్రతి ఒక్కరు గమనిస్తు న్నారని ఈ పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజానీకం బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపిస్తున్నారని నాగర్క ర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆయనతోపాటు జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ప్రచారంలో పాల్గొన్నారు. ఆదివారం ఇప్పు డుంతల మండల పరిధిలోని ముమ్మర ప్రచారం కొన సాగించారు. ప్రచారంలో ముందుకు వెళుతున్న జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు, అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లకు ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం, ఘన స్వాగతం పలుకుతూ... ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొ న్నారు. నియోజకవర్గంలో ఏ మండలానికి వెళ్లిన టీఆ ర్ఎస్‌కె మా అమూల్యమైన ఓటును వేసీ గెలిపిస్తామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు అండగా నిలబడతామని ప్రజలు ఆశీర్వదిస్తూ, ప్రచారంలో పాల్గొంటున్నారని ఆ యన ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఉప్పునుంతల మండల కేంద్రంలో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ ప్రచార రోడ్ షోలో ప్రజలు ముందుకు వస్తూ ఆర్ఎస్ ప్రవీణ్, కుమార్ తో కలిసి చిందులు వేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ హామీల పేరుతో గడిచిన ఐదు నెలలు ప్రజలను మోసం చేసింది గాక, మరోసారి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టడానికి ముందుకు వస్తున్నారని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణ పాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉ న్నారని తెలిపారు. కాంగ్రెస్ అభ్య ర్థి మల్లు రవి గతంలో రెండు సార్లు ఎంపీగా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించి, అధికా రాన్ని అడ్డుపెట్టుకొని రూ. 300 కోట్లు అక్రమంగా సంపాదిం చారని ఈ సందర్భంగా ప్రచారం లో ఆరోపించారు. ఇప్పటివరకు పదవులు అనుభవించి ఈ ప్రాం త ప్రజలకు ఏం బుడగపెట్టరని సూటిగా ప్రశ్నించారు. ప్రజలు



నమ్మే పరిస్థితులు లేరన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపెడతా నని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో కోరారు. ఎంపీగా నన్ను గెలిపిస్తే రాష్ట్రానికి రావలసిన నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటు ఏయించే విధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ప్రజలు ఆశీర్వదించి పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించా లని కోరారు. విధంగా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ..... మీ ప్రార్థిగా ఒక్కసారి ప్రజలు ఆశీర్వదించి నాగర్కర్నూలు పార్లమెం టు అభ్యర్థిగా ఉన్న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో ప్రజలు ఆశీర్వదించి గెలిపించా లని కోరారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంచినీళ్ళు, కరెంటు సమస్యలు తలెత్తేయని ఆయన విమర్శించారు. అధికా రంలోకి రావాలన్న ఆశతో ప్రజలకు లేనిపోని హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మళ్లీ పార్లమెంటు ఎన్ని కల్లో ఓటు ఎడ ఎలా అడుగుతున్నారన్నారు. ప్రజలం దరూ గడిచిన ఐదు నెలల కాంగ్రెస్ పాలన ఎలా ఉందో గ్రామస్థాయిలో ప్రజలే ఆరోపిస్తున్నారని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పి తీరుతారన్నారు. ప్రజలందరూ ఆశీర్వదించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలిపించి తీరాలని కోరారు. అచ్చంపేట ఎన్నికల ఇన్చార్జి నవీన్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్రావు, పిఏసిఎస్ చైర్మన్ సత్తు భూపాల్ రావు, పార్టీ సీనియర్ నాయకుడు కట్ట గోపాల్ రెడ్డి, సంభు భాస్కర్, శోభన్ రెడ్డి, కృష్ణయ్యలతో పాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బలరాం నాయక్‌కు ఝాన్సీరెడ్డి పరామర్శ

(మొదటిపేజీ తరువాయి..)

హనుమాండ్ల ఝాన్సి రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్, సీనియర్ నాయకులు యాకుబ్ రెడ్డి,విజయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్..

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మే 05:



మధిర పట్టణంలో నా అనే దిక్కు లేక పక్షవాతంతో బాధ పడుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందగా దాతల సహకారంతో ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం నిర్వాహకులు డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత కుటుంబ సభ్యులుగా అంత్యక్రియలు నిర్వహించారు. కొన్ని రోజుల క్రితం అచేతన స్థితిలో రోడ్డుపై పడి ఉన్న వృద్ధుడిని చేరదీసి వైద్య చికిత్సలు అందించి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించగా ఆదివారం నాడు అనారోగ్యంతో సదరు వృద్ధుడు మృతి చెందగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు అంత్యక్రియలు నిర్వహించారు.. మధిర పట్టణంలో మా ఊరి దేవుళ్ళుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతో మంది అనాధలకు అభాగ్యులకు కన్న తల్లిదండ్రుల వారు చేస్తున్న సేవలను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.



## హజ్ యాత్రికుడికి సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి పట్టణానికి చెందిన దివంగత సీనియర్ జర్నలిస్ట్, హిందీ అధ్యాపకుడిగా పేరుగాంచిన యాసీన్ తనయుడు ఎం.కె. సైఫుద్దీన్ (హకీమ్) ఈనెల 13న హజ్ యాత్రకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్ననాటి మిత్రులు ఆదివారం తన ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అల్లా ఆశీస్సులతో హజ్ యాత్ర విజయవంతంగా ముగించుకుని తిరిగి రావాలని ఆకాంక్షించారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు టీకాలు చేశారు. కార్యక్రమంలో కళాధర్ బాలయ్య కృష్ణమూర్తి వెంకటరమణ రజాక్ ఆరిఫ్ మురళి గోవింద్ సురేందర్ జగదీష్ జ్యోతి బాబు భాస్కర్ రాజేష్ శ్రీను బసవరాజు పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

### బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి: మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





పెద్దవంగర (నేటి ఫోకస్ న్యూస్)మే 05:

మండల పరిధిలో కోరిపల్లి గంట్లకుంట వడ్డే కొత్తపల్లి పోచారం పెద్ద వంగర చిట్యాల బొమ్మకలు ముత్య తండా ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు శాసన సభాపతి సిరికొండ మధుసూదనా చారి పాల్గొని అనంతరం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పే మాటలేమో ఆకాశంలో చేతలేమి పాతాళంలో కాంగ్రెస్ అహంకారాన్ని ఎంపీ ఎన్నికల ద్వారా దెబ్బ కొట్టాలి అందరం సమిష్టంగా కృషి చేస్తే పార్లమెంట్ మనదే ఉద్యమకారుడు మారేపల్లి సుధీర్ కుమార్ ని భారీ మెజార్టీతో వరంగల్ ఎంపీగా గెలిపించుకునే బాధ్యత మన అందరికీ ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం జనంలో నమ్మక పోయింది ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ బిజెపిలు చేసిన మోసాల పైన చర్చించండి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బూతు ఇన్చార్జిలను మాజీ సర్పంచులను బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కలుపుకొని కాంగ్రెస్ బిజెపి మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలతో మారేపల్లి సుధీర్ కుమార్ గారికి ఓటు వేసుకొని ఎంపీగా గెలిపించుకోవాలి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్టు లాంటి అన్ని పథకాలు ఆగిపోయాయి కరెంటు కోతలను అనేకమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య జడ్పిటిసి సుధీర్ జ్యోతిమ్ రాయి గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరుట్ల వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ విశ్వనాథుల జ్ఞానేశ్వర చారి రైతు కోఆర్డినేటర్ బొమ్మిడి కృష్ణారెడ్డి మండల్ సోషల్ మీడియా మల్లేష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర వెంకన్న ఎం నవీన్ మహంకాళి యాకన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జిట్ట రమేష్ టి నవీన్ నాయకులు ముఖ్య నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు బీఎస్పీ అభ్యర్థులను గెలిపించండి

### మిర్యాలగూడ బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టల దినేష్



నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి మే05

ప్రస్తుత తరుణంలో జరుగుతున్నటువంటి లోక్ సభ ఎన్నికల సందర్భంగా బీఎస్పీ నుండి పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షుడు పుట్టల దినేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 400 ఎంపీలను గెలిపిస్తే భారత రాజ్యాంగంను రద్దు చేస్తాంమని ఎన్నికల ప్రచారంలో భాగంగా బాహాటంగా చెబుతున్నారని. అదేవిధంగా మరోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, దేశంలోని ప్రతి ఒక్కరి అకౌంట్లో 10 లక్షల రూపాయలు వేస్తామని మాయ మాటలు చెబుతుందని, మరోసారి బిజెపి ప్రభుత్వం వస్తే దేశంలోని కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెడుతూ దళితులు ముస్లింలపై దాడులు ఎక్కువ అవుతాయని మరియు ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేట్ పరం చేసి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారని అదేవిధంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచినా కూడా బిజెపి లోకే వెళ్తారని ఆయన అన్నారు. కావున ప్రజలు అందరూ లోతుగా ఆలోచించి బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేయకుండా బిఎస్పి అభ్యర్థులు పోటీ చేస్తున్న ఏనుగు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కత్తి నాగబాబు, వినయ్, గాలిబ్, రంజిత్, సందీప్ నాయకులు పాల్గొన్నారు.

## కార్డియాక్ అరెస్టుతో కొత్తగుండ్ల మౌనిక మృతి

- కలకోట గ్రామంలో విషాదం
- పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ పి.సి.సి సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మే 05:

బోనకల్ మండల పరిధిలోని కలకోట గ్రామంలో చేతికొచ్చిన కూతురు అకాల మరణాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్న హృదయ విదారక సంఘటన మండలంలోని కలకోట గ్రామంలో ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి,కొత్తగుండ్ల పురుషోత్తం,సుశీలమ్మకు ఏకైక కూతురు మౌనిక (27) ఎమ్మెస్సీ జువాలజీ, బీఈడీ పూర్తి చేసి ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ లో ఉద్యోగం కోసం అవనిగడ్డలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని సమాయత్తమవుతుంది కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రముఖ హాస్పిటల్ లోనే సర్జరీచేశారు, హాస్పటల్ సిబ్బంది సూచన మేరకు హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి ట్రాన్స్ఫర్ చేశారు అక్కడ నుంచి నిమ్స్ హాస్పటల్ కి షిఫ్ట్ చేశారు డాక్టర్ లు వైద్యం చేస్తున్న సమయంలో కార్డియాక్ అరెస్టుతో శనివారం అర్ధరాత్రి 12 గంటలకు నిమ్స్ హాస్పటల్, హైదరాబాదులో మరణించారు, ఏకైక కూతురు కావడం వల్ల అపురూపకంగా పెంచుకున్నారు,మౌనిక మరణంతో తల్లి దండ్రులు రోధిస్తున్న తీరు పలువురును కంటతడి పెట్టించింది,తండ్రి పురుషోత్తం గ్రామంలోని సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మౌనిక మరణ వార్త తెలిసిన వెంటనే నియోజకవర్గ టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మాజీ సర్పంచ్ దంపతులు అమరయ్య దయామణి, మాజీ వార్డు సభ్యులు కొత్తగుండ్ల పురుషోత్తం,యంగల వెంకటేశ్వర్లు,మాతంగి శ్రీనివాసరావు,షేక్ మస్తాన్,రిపోర్టర్ మదార్ సాహెబ్ పలువురు పలు పార్టీల నాయకులు ప్రముఖులు ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.



నేటి ఫోకస్ న్యూస్
సోమవారం 06, మే 2024

# రేవంత్ విషయ పరిజ్ఞానం లేని కుసంస్కారి

- హామీల పట్ల చిత్తశుద్ధి ఉంటే దేవుడి మీద కాదు..
- నీ బిడ్డపై ఒట్టు పెట్టు
- పాలమూరు బిడ్డవయితే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎందుకు పూర్తిచేయవు
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



కాలం కలిసొచ్చి ముఖ్యమంత్రి వైన రేవంత్ రెడ్డి కేసిఆర్ ను విమర్శించడం మాని ఇచ్చిన హామీల అమలుకై శ్రద్ధ చూపాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హితవుపలికారు. ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శూన్యంలో సునామీ సృష్టించి ఒక్కడుగా బయలుదేరి తెలంగాణ సాధించిన కెసిఆర్ ను విమర్శించడం అంటే తెలంగాణ ప్రజలను అవమానం చేసినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు ఉవ్వెత్తున తెలంగాణ ఉద్యమం సాగుతుంటే చంద్రబాబు నాయుడు వంత పాడిన తెలంగాణ ద్రోహివి నీవని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి పదవి లక్ష్యంగా పెట్టుకొని 10 పార్టీలు మారిన నీవు కేసీఆర్ ను విమర్శిస్తే సహించే ప్రసక్తే లేదని అన్నారు. కేంద్రంలో మోడీని ఆంధ్రాలో చంద్రబాబు ప్రయోజనాలు కాపాడటానికి నీవు చేస్తున్న డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారని రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి హెూదాలో విధానపరమైన విమర్శలు చేస్తే తప్పులేదు కానీ వ్యక్తిగత విమర్శలు చేసి ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడి ముఖ్యమంత్రి హెూదాకు మచ్చ దేవదని హితవు పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ నాయకులు బి. లక్ష్మయ్య, బైకని శ్రీనివాస్ యాదవ్, పలుస రమేష్ గౌడ్, విజయకుమార్, చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ కార్యకర్త యంగల సామేలు మృతి

- నివాళులర్పించిన సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మే 05:**

బోనకల్ మండలంలోని కలకోట గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తండ్రి సిపిఐ సీనియర్ కార్యకర్త యంగల సామేలు అలియాస్ వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మృతదేహాన్ని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంత్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు సందర్శించి పార్టీ పథకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కాగా చిన్న కుమారుడు యంగల కనకయ్య కలకోట టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ బాధ్యులు, కనకయ్య సతీమణి యంగల మారతమ్మ కలకోట ఎంపీటీసీగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మృతునికి అంత్య క్రియలు కలకోటలో సోమవారం ఉదయం జరగనున్నాను. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, టీపీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ తూము రోషన్ కుమార్,మాతంగి శ్రీను, ఏలూరి పూర్ణచంద్రరావు తోటపల్లి ఆనందరావు, యంగల పెద్ద రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ :**

చిన్ననాటి జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకునేందుకు 1995- 96 సంవత్సరానికి చెందిన 10వ తరగతి జిల్లా ప్రజా పరిషత్ హరిజనవాడ వనపర్తికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించి గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జీవితంలో ఉన్నతంగా జీవించాలని ,గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు . జీవితంలో గొప్పగా జీవించాలని ఇతరుల పట్ల ప్రేమ కలిగి ఉండి చేతనైన సహాయ సహకారాలు చేయాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు . చదువుకున్న అందరికీ



ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోయినా ఎవరి స్థాయిలో వారు గొప్పగా జీవనం కొనసాగిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. 28 సంవత్సరాల తర్వాత చాలా గొప్పగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం సంతోషకరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు మెమోంటో లు అందించి సత్కరించారు. ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, బల రామమూర్తి, రాములు, ప్రకాష్, వరలక్ష్మి,నసీం, కైసర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబటి, తుమ్మలపల్లికి తుమ్మల యుగంధర్ నివాళులు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని మే 05:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్ మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ఇటీవల మరణించిన స్వాతంత్ర సమరయోధులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంబటి వెంకటయ్య, తుమ్మలపల్లి వెంకట్రావు ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటయ్య, వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుమ్మలపల్లి వెంకాట్రావు పిల్లల చదువు ఖమ్మం లోని మంచి స్కూల్ లో ఉచితంగా చదివిస్తానని తుమ్మల యుగంధర్ భరోసా ఇచ్చారు. తుమ్మల యుగందర్ తో పాటు ఖమ్మం కారప్పొరేటరు సరిపూడి సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు, చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఆలస్యం అప్పారావు(టీవీ9), చావా అరుణ్ కుమార్(ఈనాడు), గ్రామ పెద్దలు



ఆలస్యం బసవయ్య, సిలువేరు సైదులు, అంబటి లచ్చయ్య, సత్యనారాయణ, ఏటుకూరి రవి, పసుపులేటి శ్రీనివాసరావు, ఆలస్యం శ్రీనివాసరావు, నెల్లూరి రమేష్, వెచ్చమంగపతి రావు, పాము ఏసు, అంబటి, చాగంటి రామకృష్ణ, జొన్నలగడ్డ మన్మధరావు , తోటకూరి నాగేశ్వరరావు(చిన్నా ), వంకాయలపాటి రవి, అశోక్, యల్లంపల్లి సీతారామయ్య, కుటుంబ సభ్యులు అంబటి శాంతయ్య, అంబటి పద్మ, అంబటి రాజేంద్రప్రసాద్, అంబటి శ్రీలక్ష్మి ,అంబటి పునీత్, తుమ్మలపల్లి మాధవరావు ,తుమ్మలపల్లి సరస్వతి ,తుమ్మలపల్లి రాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మాట రిపోర్టర్ కుమార్తె ఓణీల కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ నాగరాజ్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని మే 05:**

చింతకాని మండల అంబేద్కర్ అధ్యక్షులు అంబేద్కర్ నాగరాజు ఈరోజు అనంతసాగర్ గ్రామం లో ప్రజా మాట రిపోర్టర్ దుమాల నాగరాజు కుమారుడు,కుమార్తె పంచకట్టు ఓణీలు కార్యక్రమానికి హాజరుకావడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చింతకాని మండలం అంబేద్కర్ సేవ సభ్యులు కొండమీది నాగరాజు, ఖమ్మం మార్కెట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు అలాగే సభ్యులు వెంకటేశ్వర్లు ,భాను, శ్రీనివాసరావు ,శ్రీనాథ్ తిరుపతి, గోపీచంద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపు భావుటలో మేము సైతం



◆ తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తీనేని వీరయ్య, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చెర్మన్

**ములుగు/మంగపేట(నేటి ఫోకస్ న్యూస్)మే 05**

మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆక రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ ముత్తి నేని వీరయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలిపే ధ్యేయంగా తాను చేపట్టిన విజయ సంకల్ప యాత్ర -2 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంటు నియోజకవర్గ లలో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ మద్దతుగా ములుగు జిల్లాకు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగులు,వితంతువులు, వృద్దులు,ఒంటరి మహిళలు ఫించన్ దారులు అందరికీ నేనెప్పుడూ కుటుంబ సభ్యుడు లాగా ఏ సమస్య వచ్చిన, ఏఅవసరము ఉన్నా నేను అండగా ఉంటాననీ వికలాంగులకి, వితంతువులకీ, వృద్దులకు, కల్లు గీత కార్మికుల కి మొదట పెన్షన్ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అని, వికలాంగులకు ప్రభుత్వ హోం హాస్టల్ లు, విద్య , ఉద్యోగాలలో రిజర్వేషన్ల ను ఇచ్చిందనీ ఇందిరమ్మ ఇండ్లలో రిజర్వేషన్ కల్పించిందని, వికలాంగుల,వయో వృద్ధులకు సంక్షేమ శాఖను ఏర్పాటు చేసి కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసిందనీ ,వికలాంగులకు , వితంతువులకి, వృద్దులకు 35 కేజీల బియ్యం అంత్యోదయ కార్డు ఇచ్చిందనీ, ఉపాధి హామీ పథకాన్ని కూడా తెచ్చిందనీ అన్నారు. ఈ ఎన్నికల కోడ్ తర్వాత జూన్ నెల నుండి వికలాంగులకు 6000/- రూపాయల పెన్షన్, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, కల్లు గీతా, చేనేత కార్మికులకు 4000/- పెన్షన్ అందజేయడం జరుగుతుందని నిరుపేదల అభ్యున్నతి కోసం మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కనుక కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరుతూ సీతక్క గారి నిరాడంబరతను, నిజాయితీనీ,నిబద్ధతను, సేవా దృక్పథాన్ని కూడా కొనియాడారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇన్చా%శీ%ర్జి ధనసరి సూర్య కూడా హాజరవడం జరిగినది. సమావేశానంతరం కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ ముత్తినేని వీరయ్య సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ములుగు జిల్లా అధ్యక్షులు పూజారి మాణిక్యం, మహిళా విభాగం అధ్యక్షురాలు అప్పన గారి నరేంద్ర, ఉపాధ్యక్షురాలు పొన్నం కల్పన, ప్రధాన కార్యదర్శి సారిక శ్రీలత, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ గౌడ్, సభ్యులు గీత, నాగలక్ష్మి, భాస్కర్ పాల్గొన్నారు.





## సమన్వయంతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందాం..

### ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ప్రతి ఒక్కరు సమన్వయంతో ముందుకు సాగుతూ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించుకుందామని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాలకు చెందిన సుమారు 200 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ కండువాలు కప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తోందని అందుకు అనుగుణంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి ప్రతి ఒక్కరూ ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ మేరకు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, పెబ్బేరు మండల అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట రాములు యాదవ్ ల నేతృత్వంలో బూడిదపాడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీరంగాపూర్ తాజా మాజీ సర్పంచ్ వినీల రాణి సింగిల్ విండో వైస్ చైర్మన్ వెంకటస్వామి మాజీ ఉపసర్పంచ్ మహేష్ గౌడ్ వార్డు మెంబర్లు ఆంజనేయులు అనిత అర్జున్ రేణుకమ్మ పీసన్న శేఖర్ మూర్తి పరశు రాముడు నాగ శేషు తిరుపతయ్య సత్యనారాయణ శ్రీరాములు చిన్న బీసన్న తదితరులు పార్టీలో చేరారు.





## కడియం కావ్య గెలుపుని కోరుతూ..

## హరిపిరాలలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)మే 05:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు హనుమాడ్ల యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ హరిపిరాల గ్రామం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గాంధీ కుటుంబం అంటేనే దేశం కొరకు త్యాగం చేసిన త్యాగాల కు టుంబమని తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాం క్షను నెరవేర్చి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అధికారాన్ని త్యజించిన దేవత సోనియమ్మ అని కొనియాడారు. కడియం కావ్యం గెలి పించుకుంటే మన అభివృద్ధి మన సంక్షేమం మరింత రెట్టింపు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేటి ఫోకస్ న్యూస్
సోమవారం 06, మే 2024





# మోసపూరిత హామీలు ఇచ్చిన పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలి

- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న జడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్

తొర్రూరు (నేటి ఫోకస్ న్యూస్)మే 05:

మండల కేంద్రంలోని కంటాయపాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.... ప్రచారంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహంకాళి భూపతి,మాజీ సర్పంచ్ నరేడ్ల శ్రీపాల్ రెడ్డి ,ఎంపిటిసి పల్లె దేవమ్మ, గోసంగి భాస్కర్ మొగిలి మల్లేష్ ,పల్లె సర్వయ్య ఎర్రం రాజు, రాగి జగదీశ్వర చారి, పల్లె యాకన్న, పేరబోయిన ప్రభాకర్,ఆవుల ఉపేందర్ లకిడి శ్రీధర్ రెడ్డి ,పల్లె నరేష్ బొమ్మర వినోద్ పోతర్ల కృష్ణ ఎండి ఇమాన్ సా[illegible] ఎర్ర మాదారు,గోన శ్రీను, గుండ ప్రవీణ్, గుండ ముత్తిలింగం, రామస్వామి శ్రీధర్ లాబోతు మహేష్ గద్దం సృష్టి బొలికొండ మహేందర్, రాగి సోమేశ్వర చారి, నిమ్మల సోమయ్య, నిమ్మల ముత్తయ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## విద్యార్థులు పట్టుదలతో చదువుకుంటేనే అన్ని రంగాల్లో రాణిస్తారు

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ :

విద్యార్థులు పట్టుదల, కృషితో చదువుకుంటేనే అన్ని రంగాల్లో రాణించవచ్చని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించారు. మయూక అనే విద్యార్థిని 10/10, ధనుష్ 9.8, వర్షిణి 9.8, నందిని 9.8, సోహ 9.7, శ్రావణి 9.7సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం చిన్నా రెడ్డి తన నివాస గృహంలో విద్యార్థులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ యువ నేత జిల్లెల ఆదిత్య రెడ్డి, మదర్స్ లాప్ హైస్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్, ఉపాధ్యాయుడు ఫిర్దోస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, మైనార్టీ నాయకులు ఎండి. బాబా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 44వ బీపీ, షుగర్, కంటి ప్రత్యేక క్యాంప్ విజయవంతం

**మేఘశ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి.పవన్ కుమార్**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మే 05:



బోనకల్ బీపీ షుగర్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని మేఘ శ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ అన్నారు.మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి, పేద ప్రజల ఆశాజ్యోతి, సిపిఐ సీనియర్ నాయకులు తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం మండలం కేంద్రం లో మేఘ శ్రీ హాస్పటల్ నందు నిర్వహించే బీపీ, షుగర్ ప్రత్యేక మెగా క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీపీ షుగర్ పేషెంట్లు అవగాహన లోపంతో సరైన వైద్యం పొందక పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులకు గురవుతున్నారన్నారు.బీపీ,షుగర్ వ్యాధు లతో బాధపడుతున్నవారు వైద్యకోసం ఖమ్మం, ఇతరత్ర పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉండదన్నారు.వీరికి సమయంతో పాటు నెలకు రూ.1000 నుండి రూ.2000 వరకు ఖర్చు తప్పుతుందన్నారు.ఈ ప్రత్యేక క్యాంప్ లో రూ.100కే నెలకు సరిపడ బీపీ, షుగర్ మందులు అందజేస్తున్న బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ఈ ప్రత్యేక క్యాంపు మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరమన్నారు. ఈ క్యాంపు మండలం లోని బీపీ షుగర్ పేషెంట్లు స్వదినియోగం చేసుకోవాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు క్యాంప్ నిర్వహకులు ఆకెన పవన్, ల్యాబ్ టెక్నీషియన్లు యంగల గిరి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకు బీఎస్పీ అభ్యర్థులను గెలిపించండి

- మిర్యాలగూడ బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టల దినేష్

నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి మే05

ప్రస్తుత తరుణంలో జరుగుతున్నటువంటి లోక్ సభ ఎన్నికల సందర్భంగా బీఎస్పీ పార్టీ నుండి పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షుడు పుట్టల దినేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 400 ఎంపీలను గెలిపిస్తే భారత రాజ్యంగంను రద్దు చేస్తాంమని ఎన్నికల ప్రచారంలో భాగంగా బాహాటంగా చెబుతున్నారని. అదేవిధంగా మరోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, దేశంలోని ప్రతి ఒక్కరి అకౌంట్లో 10 లక్షల రూపాయలు వేస్తామని మాయ మాటలు చెబుతుందని, మరోసారి బిజెపి ప్రభుత్వం వస్తే దేశంలోని కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెడుతూ దళితులు ముస్లింలపై దాడులు ఎక్కువ అవుతాయని మరియు ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రవేట్ ఫరం చేసి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారని అదేవిధంగా కాంగ్రెస్, టిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచినా కూడా బిజెపి లోకే వెళ్తారని ఆయన అన్నారు. కావున ప్రజలు అందరూ లోతుగా ఆలోచించి బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేయకుండా బిఎస్పి అభ్యర్థులు పోటీ చేస్తున్న ఏనుగు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కత్తి నాగబాబు, వినయ్, గాలిబ్, రంజిత్, సందీప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

